నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## కర్ణాటక ప్రజల్లా మోసపోవద్దు

### మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించండి

### ఎన్నికల ప్రచారంలో మంత్రి మహేందర్ రెడ్డి

కోస్గి, నవంబర్ 24 : కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి కర్ణాటక ప్రజల్లా మోసపోవద్దని గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాచారం, తోగాపూర్, సర్జఖాన్‌పేట్, చంద్రవంచ, కొత్తపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంటు, పెట్టుబడి సాయం, రైతు బీమా సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు నరేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఓటమి భయంతోనే ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని, అవేమీ నమ్మకూడదన్నారు. దేశంలోనే నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



మర్పల్లి : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దళితులు

## సీఎం కేసీఆర్ హామీతో దళితుల్లో ఆనందం

మెతుకు ఆనంద్‌ను గెలిపిస్తే వికారాబాద్ నియోజకవర్గంలో ఒకే విడుతలో దళితబంధు మంజూరు చేస్తామన్న సీఎం

సంబురాలు చేసుకుంటున్న దళిత కుటుంబాలు

గ్రామగ్రామాన సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

వికారాబాద్ నియోజకవర్గంలో 20,775 కుటుంబాలకు ప్రయోజనం

‘వికారాబాద్ నియోజకవర్గంలో దళితులు ఎక్కువగా ఉన్నారు.. బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపిస్తే ఒకే విడుతలో నియోజకవర్గంలోని దళిత కుటుంబాలకు దళితబంధును మంజూరు చేస్తాం..’ అని గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ హామీనివ్వడంపై సెగ్మెంట్‌లోని దళిత కుటుంబాలు సంబురాలు చేసుకుంటున్నాయి. అట్టడుగున ఉండే దళితుల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక సీఎం కేసీఆర్ అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశాయి. ఈ మేరకు గ్రామగ్రామాన సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తామని చెబుతున్నారు. కాగా, సీఎం కేసీఆర్ నిర్ణయంతో వికారాబాద్ నియోజకవర్గంలో 20,775 కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నది.

-వికారాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)



## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కష్టాలే..

### మూడు గంటల కరెంట్‌తో ముప్పు తిప్పలే

10 హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయ్

కాంగ్రెస్‌తో మళ్లీ కరెంట్ కష్టాలు పుట్టుకొస్తాయి..

బీఆర్ఎస్‌కు ఓటేసి కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామంటున్న రైతులు

బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా కరెంట్ ఇస్తుంటే.. కాంగ్రెస్‌కు మాత్రం కడుపు మండుతున్నది. 24 గంటలు దండగ.. 3 గంటలే చాలంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై ఉమ్మడి జిల్లా రైతన్నలు భగ్గుమంటున్నారు. 10 హెచ్‌పీ బోరు మోటర్లు వాడితే ఎన్ని ఎకరాలకైనా నీరు పారించవచ్చన్న ఉచిత సలహాలు కాక పుట్టిస్తున్నాయి. ఎన్నికల ముందే ఆ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో తర్వాత సంగతేమిటని గ్రామాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఏ రైతునూ కదిలించినా వారి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు ఒకేసారి నడిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని, సబ్ స్టేషన్లలో బ్రేక్‌డౌన్లు ఖాయమని వాపోతున్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో హస్తం పార్టీ ప్రభుత్వ పాలన కండ్లారా చూస్తున్న అక్కడి ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైంది. అయితే తెలంగాణలోనూ పాగా వేయాలని కుట్ర రాజకీయం చేస్తుండడంతో తగిన బుద్ధి చెబుతామని ఇక్కడి కర్షకులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు. అసలు వ్యవసాయం గురించి తెలుసా? ఏ రైతయినా 10 హార్స్‌పవర్ మోటర్ ఎందుకు పెట్టుకుంటాడు? అని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాళ్లకు అధికారం అప్పగిస్తే.. ఇక మా బతుకులు ఆగమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్ నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..






## ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థే..

కాంగ్రెస్ నేతల మాటలపై రైతుల కన్నెర్ర

లంచాలను ప్రోత్సహించేలా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక

క్షణాల్లో రిజిస్ట్రేషన్.. నిమిషాల్లో మ్యుటేషన్.. ఇది ధరణి ప్రత్యేకం.. ఇంత మంచి పోర్టల్‌ను తొలగించి.. పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామంటున్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు. తమ భూములు లాక్కోవాలని.. హక్కులు హరించాలని చూస్తే సహించేది లేదని, ఓటుతో బుద్ధి చెబుతామని కర్షకులు హెచ్చరిస్తున్నారు. పహాణీ, ఆర్వోఆర్ నకలు పుట్టించి తమ భూములపై బినామీలు రుణాలు తీసుకొని కష్టాల పాలు చేసిన వ్యవస్థ మాకొద్దంటూ నినదిస్తున్నారు. మళ్లీ దళారులు పుట్టుకొస్తారని.. లంచాలు ఇవ్వనిదే పనులు జరగవని అభిప్రాయపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులతో అన్నదాతలు పడిన కష్టాలను గుర్తు చేసుకుంటున్నారు. ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేస్తామంటున్న కాంగ్రెసోళ్ల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - వికారాబాద్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..